తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్


రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి | పెద్దపల్లి | జగిత్యాల

సోమవారం 12 జనవరి 2026

పేజీలు : 8

Follow :

## రైతాంగం సుభిక్షంగా ఉండాలి : రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ (జనంసాక్షి): రైతాంగం సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.ఆదివారం వేముల వాడ పట్టణంలో మహాలక్ష్మి రైతు సంఘం ఆధ్వర్యంలో కాటరేవుల కార్యక్రమం నిర్వహిం చగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రేణుకా ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా కాట్రేవుల పండుగ నిర్వ హించడం ఆనవాయితీగ వస్తుందని అన్నారు. వ్యవసాయంలో రైతులకు చేదోడు వాదోడుగా నిలిచే ఎడ్లను చక్కగా అలంకరించి వాటికి ఎలాంటి ఇబ్బందులు అనారోగ్య సమస్యలు రాకుండా చూడాలని ప్రత్యేక పూజలు నిర్వహిం చడం జరుగుతుందన్నారు. మహాలక్ష్మి రైతు మిత్ర సంఘం వారు ఎడ్ల ప్రతిరూపాలను తయారు చేసి వాటిని కొలవడం జరుగుతుందని తెలిపారు. రైతులు వ్యవసాయం చేసుకునే క్రమంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని రైతులు పాడి పంటలతో సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు.



### డిప్యూటీ సీఎం భట్టిని కలిసిన

## పోలీస్ కమిషనర్..

గోదావరిఖని, జనంసాక్షి :

రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్ గోదావరిఖనిలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు,అర్హులైన లబ్ధిదారులకు ప్రొసిడింగ్స్ పంపిణీ,డబుల్‌బెడ్రూమ్ ఇళ్లు,కార్పొరేషన్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు,వరద బాధితులు, ట్రాన్స్‌జెండర్లకు ఇంటి స్థలాల ప్రొసిడింగ్స్,సింగరేణి నిర్వాసితులకు పట్టాల పంపిణీ కార్యక్రమాలు ఆదివారం నిర్వహించారు.ఈ అభివృద్ధి కార్యక్రమాలకు హాజరయ్యేందుకు హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ ద్వారా గోదావరిఖనికి చేరుకున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పరిశ్రమలు, ఐటీ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు,దేవాదాయ అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విజ్ఞాన విహారయాత్ర

వేములవాడ (జనంసాక్షి):

వేములవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు, విద్యార్థులు విజ్ఞాన యాత్రలో భాగంగా నాగార్జునసాగర్ ను సందర్శించారు. బోటు ప్రయాణం చేసి నాగార్జునకొండ, బౌద్ధుని చారిత్రక ప్రదేశం, స్వర్ణగిరి తదితర ప్రదేశాలను సందర్శించారు. ఇలాంటి యాత్ర ద్వారా విద్యార్థులలో మానసిక ఉల్లాసంతో పాటు, చారిత్రక కట్టడాలపై అవగాహన పెంపొందుతుందని ప్రధానోపాధ్యాయులు రాజారత్నం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే మక్కాన్

రామగుండం, జనంసాక్షి : అంతర్గం మండలం గోలీవాడ గ్రామంలో నిర్వహించనున్న సమ్మక్క-సరళమ్మ జాతర ఏర్పాట్లను రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్.ఠాగూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా జాతర నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలు, భక్తులకు త్రాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, రహదారులు, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలపై అధికారులతో చర్చించారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాతరను సజావుగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.సమ్మక్క-సరళమ్మ జాతర గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని,ఈ పవిత్ర కార్యక్రమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో తీసుకుని అన్ని విధాలా సహకారం అందిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## సింగరేణి స్టేడియం పక్కన రూ.19లక్షలతో డ్రైనేజ్ నిర్మాణం

### కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ పల్లె ప్రతిమ-పీవీ రావు

రామగిరి, జనంసాక్షి :

ఆర్జీ-3 డివిజన్ సెంటినరీ కాలనీ రాణి రుద్రమదేవి స్టేడియం పక్కన సింగరేణి యజమాన్యం డ్రైనేజీ నిర్మాణం పనులు ప్రారంభించింది. రత్నాపూర్ గ్రామ పంచాయతీ రాంనగర్ ప్రాంతంలోని స్టేడియం గోడను ఆనుకొని జోన్-1 మీదుగా తెలంగాణ చౌరస్తా వరకు ఈ డ్రైనేజ్ నిర్మిస్తున్నారు. తెలంగాణ చౌరస్తా నుండి జోన్-1 ఆఖరి లైన్ వరకు సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో తారు రోడ్డు ఉంది. ఇక జోన్-1 నుండి రాంనగర్ మూలమలుపు వరకు రోడ్డు లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని అప్పటి,ఇప్పటి సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు ఆధ్వర్యంలో రూ.10 లక్షల తో సిమెంటు రోడ్డు నిర్మాణం జరిగింది. ఈ క్రమంలో సిమెంటు రోడ్డు పక్కనుండి సింగరేణి స్టేడియం గోడ ఉండడంతో రాశీనగర్ ఇతర ప్రాంతాల నుండి వచ్చే మురికి నీరుతో ఈ ప్రాంతమంతా బురద మాయమై, చెత్తాచెదారం పేర్కొని పోయి, పందుల సైరవిహారం తో దుర్వాసన వెదజల్లుతుంది. ఈ క్రమంలో ఏఐటీయూసీ, ఐఎన్ టి యూసీ యూనియన్ నాయకులు సింగరేణి యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు దీంతో అప్పటి జిఎం నరేంద్ర సుధాకర్ రావు ఈ నిధులు కేటాయించారు. దీంతో ప్రస్తుత జీఎం సుంకర మధుసూదన్ ఆధ్వర్యంలో సివిల్ డీజీఎం బి. రాజేంద్రకుమార్ పర్యవేక్షణలో సూపర్వైజర్లు ఎండీ యాకూబ్ పాషా, బెల్లం శ్రీనివాస్,ఎంజీటి శ్రీనివాస్ పనులు చేయించుతున్నారు. 350 మీటర్ల దూరం వరకు నిర్మించే ఈ డ్రైనేజ్ పనులకు రూ.19 లక్షల నిధులు కేటాయించారు. 4 నెలల లోపు ఈ పనులు పూర్తి చేయాలి. ఈ డ్రైనేజ్ నిర్మాణం తో రాంనగర్ ప్రాంతంలో మురికి నీరు బయటికి వెళ్ళడానికి అనేక ఇబ్బందులు తీరిపోతాయని స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు, ఉప సర్పంచ్ భాద్రపు ప్రవళిక ప్రశాంత్, వార్డు సభ్యులు అల్లి రమేష్, బత్తిని ప్రశాంత్, పున్నం మనీతేజ తెలిపారు. ఈ సందర్భంగా సింగరేణి ఆర్జీ-3 యజమాన్యం కు, ఏఐటీయూసీ ఐ ఎన్ టి యు సి యూనియన్ నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.



# మానవత్వం చాటుకున్న జూలపల్లి నివాసులు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఆదర్శ నగర్ కు చెందిన నీర్ల నర్సక్క ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా.. జూలపల్లి గ్రామ వాసులు మానవత్వంతో ముందుకు వచ్చి మొత్తం రూ. 20,300 కలెక్ట్ చేసి ఆదివారం బాధిత కుటుంబ సభ్యులు నీర్ల సురేష్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షులు జెమినీ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రెబల్ రాజ్ కుమార్, జూలపల్లి ఉపసర్పంచ్ గడ్డం న్యాయవాది దండపల్లి విజయ్, ఫోటోగ్రాఫర్ నాగరాజు తదితరులు ఉన్నారు.

# ప్రజా ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**రుద్రంగి జనవరి 11 (జనం సాక్షి)**ప్రజా ఆరోగ్యనికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆయన ఆదివారం రుద్రంగి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో 21మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు సుమారు 7 లక్షల 50 వేల రూపాయల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజా ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. పేద ప్రజలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం వారి ఆరోగ్యానికి సహకరించి సీఎం సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం అందజేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చేలుకల తిరుపతి, సర్పంచ్ గండి నారాయణ, ఉప సర్పంచ్ మాడిశెట్టి అవిలాష్, వార్డు సభ్యులు,రుద్రంగి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, డిసిసి కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గట్ల మినయ్య,తోపాటు పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రిని కలిసిన ఆర్యవైశ్య సంఘం సభ్యులు



**ముత్తారం జనవరి 11 (జనంసాక్షి)**ముత్తారం మండలంలోని ఆర్యవైశ్య సంఘం సభ్యులు తెలంగాణ రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆదివారం మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుని మర్యాద పూర్వకంగా కలిశారు.మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘ భవనాన్ని నిర్మించడానికి నిధులు మంజూరు చేయాలని మంత్రికి వినతి పత్రం అందజేశారు. స్పందించిన మంత్రి ఆర్యవైశ కమ్యూనిటీ హాల్‌ను నిర్మిస్తామని హామి ఇచ్చారు. అనంతరం మంత్రిని సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ముత్తారం మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు మాట్లాడుతూ ఆర్యవైశ్య నిర్మించడం వల్ల ఆర్యవైశ్య కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. సంఘ సభ్యులు వినతి పత్రం స్వీకరించి స్పందించిన మంత్రి శ్రీధర్ బాబుకు ఆర్యవైశ్య సంఘం నాయకులు ప్రతీక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, మండల అధ్యక్షుడు గడ్డం శ్రీధర్, ఉపాధ్యక్షుడు లింగ ఉమా శంకర్,పెద్దపెల్లి జిల్లా కార్యవర్గ సభ్యుడు గౌరీశెట్టి సత్యనారాయణ, కోటగిరి శ్రీనివాస్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## సమాచారం తెలిసిన వెంటనే రక్తదానం చేసిన యువకులు



**ముత్తారం జనవరి 11(జనంసాక్షి**)ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేస్తూ నేనున్నాంటూ ముందుకొస్తున్నారు పెద్దపెల్లి జిల్లా ముత్తారం ఓడేడ్ గ్రామానికి చెందిన మొగిలి శ్రీనివాస్, పోతారం గ్రామానికి చెందిన నేతేట్ల శివ కుమార్,అనే వారు రక్తదానం చేసి ఆపద సమయంలో ఎంతో మందికి అండగా నిలిచారు.ఆదివారం కరీంనగర్ జిల్లాకేంద్రంలో గుర్తు తెలియని వ్యక్తులు వారి కుటుంబ సభ్యులకు రక్తం అవసరం కాగా బాధిత కుటుంబ సభ్యులు సోషల్ మీడియా ద్వారా అభ్యర్థించగా వెంటనే శ్రీనివాస్, శివకుమార్ స్పందించి రక్తదానం చేశారు.ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు .

# బాధిత కుటుంబాలకు అండగా సుందరం ఫౌండేషన్ ఫౌండర్



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం నాగారం గ్రామపంచాయతీ లింగాల పరిధిలోని గుజ్జుం రమేష్ గౌడ్ కాన్సర్ తో బాధ పడుతున్న విషయం తెల్సిన సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకట స్వామి అతన్ని పరామర్శించి వారి కుటుంబానికి 25 కిలోల బియ్యం, నిత్యవసర సరుకులతో పాటు 2,000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. పెంచికల్ పేట గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనికి చెందిన ఇరుగురాల నర్సయ్య ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించగా వారిని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు 25 కిలోల బియ్యం అందజేశారు. కమాన్ పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఓల్డ్ అంబేద్కర్ కాలనికి చెందిన చిప్పకుర్తి పోషమ్మ ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 25 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో సుందరం ఫౌండేషన్ సెక్రటరీ చిప్పకుర్తి అరవింద్, వైస్ ప్రెసిడెంట్ కన్నూరి నగేష్, నాగారం సర్పంచ్ పొనగంటి కుమార్, ఉప సర్పంచ్ వోడ్నాల శ్రీనివాస్, సాగి శ్రీధర్ రావు, సాగి ఉపేందర్ రావు, మల్యాల కుమార్, పొట్ల సతీష్, చొప్పరి శ్రీనివాస్, తాళ్ల కనకయ్య, కొంపెల్లి తిరుపతి, తూముల వెంకటేష్, కాంపెల్లి శశి, చిప్పకుర్తి శివలింగం, హర్షవర్ధన్, ఇరుగురాల రమేష్, లక్ష్మన్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# మొగిలిపేట్ లో గ్రామస్థాయి క్రికెట్, వాలీబాల్ టోర్నమెంట్



**మల్లాపూర్, జనవరి 11(జనంసాక్షి)** మండలం లోని మొగిలిపేట గ్రామ పంచాయతీ పాలక వర్గం ఆధ్వర్యంలో ఆదివారం రోజున సర్పంచ్, గోల్కొండ కళా రమేష్, ఉ సర్పంచ్ నేతృత్వంలో గ్రామ స్థాయి క్రికెట్ టోర్నమెంట్,వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని ,గ్రామ యువతలో క్రీడా స్పూర్తిని , ప్రోత్సహించాలని, ఐక్యత ఆరోగ్యాన్ని పెంపొందించేందుకుఈ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని సర్పంచ్ కళ రమేష్ తెలిపారు.ఈ పోటీల్లో మొత్తం గ్రామానికి చెందిన 8 క్రికెట్ జట్లు 12 వాలీబాల్ జట్లుఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోల్కొండ కళ రమేష్ ఉప సర్పంచ్ దండవేని రాజేందర్ వార్డు సభ్యులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు యేలేటి జలపతి రెడ్డి ,వీడీసీ చైర్మన్ వంగ శ్రీనివాస్ ,మరియు వీడీసీ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు



**మల్లాపూర్:జనవరి11(జనంసాక్షి)** మండల కేంద్రంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆదివారం మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలోముగ్గుల పోటీలను నిర్వహించారు.ముగ్గుల పోటీలలో దాదాపు 15 మంది ఆర్యవైశ్య మహిళలు పాల్గొనగా మండల కేంద్రానికి చెందిన చింత కవిత ప్రథమ బహుమతిని అందుకోగా ద్వితీయ బహుమతిని కస్తూరి లాస్య దక్కించుకుంది.ఈముగ్గుల పోటీల న్యాయ నిర్ణేతలుగా రాగల వెంకటేశ్వర్లు,నూనె ఆంజనేయులు విజేతలను ప్రకటించినారు. అనంతరం విజేతలకు అధ్యక్షుడు సోమ అశ్విన్ కుమార్ బహుమతులను అందజేసినాడు.ఈకార్యక్రమానికి మండల ఆర్యవైశ్య సంఘం కోశాధికారి నూనె శ్రీనివాస్, కార్యదర్శి చింత శశిధరు,మాజీఅధ్యక్షుడు శివ రామ్ కిషన్ గుప్తా,కంటాల రాజన్న,మండల ఆర్యవైశ్య సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలు కస్తూరి స్వప్న, కోశాధికారి పడిగల ఆమని, కార్యదర్శి గాదె లిఖిత,కస్తూరి సంతోష్,కస్తూరి రాంప్రసాద్, పడిగెల నాగేంద్రబాబు, కంటాల మహేష్ తో పాటు మండల ఆర్యవైశ్య సంఘ సభ్యులు మరియు మహిళా విభాగం సభ్యురాలు పాల్గొన్నారు.

# ఒడ్డె ఓబన్న ఆశయ సాధనకు కృషి చేయాలి

## బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ఆగయ్య



**ఎల్లారెడ్డిపేట, జనవరి 11, (జనంసాక్షి) :** ఓబన్న ఆశయ సాధనకు కృషి చేయాలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఎల్లారెడ్డిపేట మండల వడ్డెర సంఘం అధ్యక్షులు శివరాత్రి లక్ష్మణ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర సమర యోధుడు వడ్డే ఓబన్న 219వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. వడ్డే ఓబన్న చిత్రపటానికి వడ్డెర సంఘ నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తోట ఆగయ్య మాట్లాడుతూ చరిత్రలో వడ్డే ఓబన్న జాతికి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఓబన్న విగ్రహనిర్మాణానికి ప్రజాప్రతినిధులందరు సహకరించాలని వచ్చే జయంతి విగ్రహం ఏర్పాటు చేసుకొని నిర్వహించుకుంటామని వడ్డెర సంఘ అధ్యక్షులు శివరాత్రి లక్ష్మణ్ కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ షేక్ సాబేరబేగం, జిల్లా ఉపాధ్యక్షుల షేక్ గౌస్, మాజీ సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు చాంద్ పాష, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, వడ్డేర సంఘం మండల కార్యదర్శి ఓర్సు రాజేందర్, రవి, సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి, ఎల్లారెడ్డిపేట సర్పంచ్ ఎలగందుల నర్సింహులు, ఉపసర్పంచ్ బందారపు బాల్‌రెడ్డి, నాయకులు ఖానపురం లక్ష్మణ్ సాయికిరణ్, సుధాకర్, రాజకుమార్‌లు పాల్గొన్నారు.

# వడ్డే ఓబన్న 219 జయంతి వేడుకలు

**గంభీరావుపేట జనవరి 11 (జనం సాక్షి):**గంభీరావుపేట మండలంలోని ట్యాంక్ బండ్ వద్ద స్వతంత్ర సమర యుద్ధ వీరుడు వడ్డె ఓబన్న 219వ జయంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాల వేసి శుభాకాంక్షలు తెలిపారు, మాజీ జెడ్పిటిసి మా అనాథ వృద్ధాశ్రమ నిర్వాహకులు మల్లు గారి నర్సా గౌడ్ మాట్లాడుతూ ఇటువంటి స్వతంత్రం కొరకు పోరాటం చేసిన మహనీయుల గురించి తెలుసుకునే విధంగా పాఠ్యపుస్తకాలలో చేర్పించాలని ఈతరం పిల్లలకు తెలిసే అవకాశం ఉంటుందని తెలిపారు, ఎల్లయ్య మాట్లాడుతూ వడ్డే ఓబన్న ప్రభుత్వ అనుమతితోని విగ్రహాలు ఏర్పాటు చేసే విధంగా చేయాలని కోరారుఈ కార్యక్రమానికి
రాష్ట్ర నాయకులు శివరాత్రి నరసయ్య ముస్తఫా నగర్ గ్రామ సర్పంచ్ సుకన్య దేవయ్య... ఉప సర్పంచ్ దేవేందర్ మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సా గౌడ్. లింగన్నపేట గ్రామ సర్పంచ్ పిట్ల ఎల్లయ్య. మండల అధ్యక్షుడు పిట్ల బాబు. మాజీ ఉపసర్పంచ్ శివరాత్రి నర్సింలు.. రాజేశ్వరరావు నగర్ కాలనీ సర్పంచ్ పిట్ల బాబు. ఉప ఫోరమ్ అధ్యక్షులు బండ రమేష్ తదితరులు పాల్గొన్నారు



## ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిసిన రామగుండం పోలీస్ కమిషనర్



**సుల్తానాబాద్,జనవరి 11(జనంసాక్షి)** : రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్ గోదావరి ఖనిలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, అర్హులైన లబ్ధిదారులకు ప్రొసీడింగ్ల పంపిణీ, డబుల్ బెడ్రూమ్ ఇళ్లు,కార్పొరేషన్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు,వరద బాధితులు, ట్రాన్స్‌జెండర్లకు ఇంటి స్థలాల ప్రొసీడింగ్లు,సింగరేణి నిర్వాసితులకు పట్టాల పంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఈ అభివృద్ధి కార్యక్రమాలకు హాజరయ్యేందుకు హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ ద్వారా గోదావరిఖనికి చేరుకున్న, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పరిశ్రమలు, ఐటీ శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, దేవాదాయ అటవీ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ గారు, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు.

## ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులు పాత్రికేయులు

### జనంసాక్షి క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్సై అనిల్ కుమార్



**గంభీరావుపేట జనవరి 11(జనంసాక్షి):** ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారాదులు పాత్రికేయులు గంభీరావుపేట ఎస్సై అనిల్ కుమార్ అన్నారు. ఆదివారం జనంసాక్షి పత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పథకాలు, సంక్షేమ ఫలాలను ప్రజలకు తీసుకెళ్ళడంతో పాటు ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళడంలో పాత్రికేయుల పాత్ర ఎంతో కీలకమైనదని, మీడియా నిష్పక్షపాతంగా వార్తలు ప్రచురిస్తూ ప్రజాసమస్యలను వెలుగులోకి తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు. క్యాలెండర్ ఆవిష్కరణలో ఎస్సై అనిల్ కుమార్, ఎస్ఐ, దేవేందర్ రెడ్డి, పరుశరాములు, మైపాల్ జనంసాక్షి పాత్రికేయుడు పల్లె శ్రీనివాస్, పాల్గొన్నారు

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన సర్పంచి చిగురు నరేష్



**ముస్తాబాద్ జనవరి 11( జనం సాక్షి)**ముస్తాబాద్ మండలం బదనకల్ గ్రామంలో గ్రామ సర్పంచి చిగురు నరేష్ తండ్రి కీ.శే . చిగురు రాములు గారి జ్ఞాపకార్థంగా గ్రామ యువతీ కొరకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించిన సర్పంచి ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత పక్కదారి పోకుండా ఆటలతో ఎంతో దృఢంగా ఉంటారు ఆరోగ్యంగా ఉల్లాసంగా ఉండడానికే ఇలాంటి పోటీలు నిర్వహిస్తే యువత ఎంతో ఉత్సాహంగా ఉంటారని అన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలగందుల సుమన్ వార్డు సభ్యులు గ్రామంలోని యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## రుద్రంగి వడ్డెర సంఘం ఆధ్వర్యంలో వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

**రుద్రంగి జనవరి 11 (జనం సాక్షి)**భారత తొలి స్వతంత్ర సమరయోధుడు వడ్డెరల ఆత్మగౌరవ ప్రతీక వడ్డే ఓబన్న జయంతిని పురస్కరించుకొని వడ్డెర సంఘం ఆధ్వర్యంలో వారిని వారి యొక్క పోరాట జీవితాన్ని స్మరించుకుంటూ, వారి యొక్క ఆశయాల బాటలో ముందుకు వెళ్లాలని కోరుకుంటూ వారి యొక్క చిత్రపటానికి పూలమాలవేసి స్మరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు గొల్లెం నర్సింగ్, జిల్లా విద్యార్థి సంఘ అధ్యక్షులు గొల్లాని శేఖర్, రుద్రంగి సంఘ అధ్యక్షులు దేవరాజు, గంగరాజం, జలంధర్, శివ, సంతోష్, కృష్ణ, రాఘవ్ యువకులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుల సమస్యలపై మహాసభలతో అవగాహన కల్పిస్తాం




**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆర్జీ-వన్ బ్రాంచ్ 9వ మహాసభలుఒడ్నాల రాజమల్లునగర్,జి.సదయ్య ప్రాంగణం ,శ్రామికభవన్ సిఐటియు ఆఫీసులో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి, పెద్దపల్లి జిల్లా కార్యదర్శి ఎరవల్లి ముత్యంరావు హాజరయ్యారు. అమరవీరుల జెండా ఆవిష్కరణతో మొదలైన మహాసభలు, ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెలంగాణలోని బొగ్గు బ్లాక్లను సింగరేణికి కేటాయించకుండా ఈవేళ ద్వారా బ్లాకులను అమ్మేస్తున్న పరిస్థితి ఉందని, కేంద్ర ప్రభుత్వ చర్యలకు కాంగ్రెస్ సమర్థిస్తుందన్నారు. సింగరేణి బొగ్గు బ్లాక్‌లను కాపాడుకోవడానికి కొత్త లేబర్ కోడ్స్ రద్దు కోసం ఫిబ్రవరి 12న జరుగు దేశవ్యాప్త సమ్మెలో సింగరేణి కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కార్మికులకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నందున చంద్రబాబుతో అమలు చేయాలన్న లేబర్ కోడ్‌లపై కేరళ తరహాలో అమలు చేయమని తీర్మానం చేసి కేంద్రానికి పంపి తమ చిత్తశుద్ధిని చాటుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ-వన్ అధ్యక్ష కార్యదర్శులు ఆరెపల్లి రాజమౌళి, మెండె శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి మేదరి సారయ్య, తోట నరహరిరావు, ఉపాధ్యక్షులు ఎస్కే గౌస్, సిహెచ్ వేణుగోపాల్ రెడ్డి, ఆసరి మహేష్,దాసరి సురేష్, పుప్పాల శ్రీనివాసరావు, పెద్దపల్లి శశికిరణ్, అనబోయిన శంకరన్న, వంగల శివరాంరెడ్డి, జంగాపల్లి మల్లేష్,ఈద వెంకటేశ్వర్లు, పెనుమల్ల శ్రీనివాస్,80 మంది బ్రాంచ్లోని సభ్యులు పాల్గొన్నారు,

## సింగరేణి మనుగడను అడ్డుకునే విధంగా కుట్రలు చేస్తున్న ప్రభుత్వం




**గోదావరిఖని, జనంసాక్షి:**సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) కేంద్ర కార్యాలయంలో ముఖ్యకార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి బీఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఉన్న నవరత్న సంస్థలలో సింగరేణి సంస్థ ప్రభుత్వ రంగ సంస్థగా 136 సంవత్సరాల చరిత్ర కలిగిన సింగరేణి సంస్థ మనుగడపై రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ జోక్యం కుట్రలకు, గత ప్రభుత్వం మాదిరిగానే వ్యవహరించే పద్ధతిని ఉపసంహరించుకోవాలని సత్తయ్య డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ బాటలోనే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి సంస్థను నిర్వీర్యం చేయడానికి కుట్రలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం,జెన్కో పేరుతో ప్రైవేట్ సంస్థలకు మణుగూరు పీకే ఓసీ-2,డిప్ ఎక్స్ టెన్షన్ బొగ్గు గనులను అప్పగించే నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో తాడిచెర్ల బొగ్గు బ్లాక్‌ను జెన్కో పేరుతో ప్రైవేట్ కాంట్రాక్టర్లకు అప్పగించడం వల్ల సింగరేణికి వేలకోట్లు రూపాయలు ఆర్థిక నష్టం వాటిల్లిన విషయం గత 3నెలల క్రితం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్వయంగా నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో సింగరేణి బొగ్గు బ్లాక్‌ల వేలంలో పాల్గొనకపోతే సంస్థ మనుగడకే ప్రమాదం ఏర్పడుతుందని హెచ్చరించిన విషయాన్ని గుర్తు చేశారు. గత ప్రభుత్వం కావాలని సింగరేణిని వేలం పాటల నుంచి దూరం పెట్టిందని విమర్శిస్తూ, సింగరేణికి వేలంపాటలలో పాల్గొనే అనుమతి ఇస్తామని స్పష్టంగా ప్రకటించారని తెలిపినారు. స్పష్టమైన ప్రకటనలు,అభిప్రాయాలుఉ న్నప్పటికీ,ఇప్పుడు సింగరేణిని పక్కన పెట్టి జెన్కో ద్వారా ప్రైవేటు సంస్థలకు బొగ్గు బ్లాక్ అప్పగించాలనే నిర్ణయం తీసుకోవడం ద్వంద్వ వైఖరి విధానం మానుకోవాలని డిమాండ్ చేశారు. మణుగూరు పీకే ఓసి ఎక్స్ టెన్షన్ బొగ్గు బ్లాక్‌ను సింగరేణికే వేలంపాట ద్వారా కేటాయించేందుకు వెంటనే అనుమతి మంజూరు చేయాలని, జెన్కో వేలంపాటలో పాల్గొనకుండా రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేసినారు,లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రామగుండం ఏరియా ఎక్స్‌ప్లోరేషన్ (అన్వేషణ) విభాగం నుండి సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ యూనియన్ కార్యక్రమాలకు ఆకర్షితులై యూనియన్‌లో చేరిన వారికి కండువాలతో ఆహ్వానం పలికారు. బీఎంఎస్‌లో చేరిన వారిలో రిగ్‌మెన్‌లు కండె ప్రసాద్, నాగు అనిల్‌సాగర్, రుద్రారపు రవికుమార్,గోడ రమేష్,జీదుల సుదర్శన్, మద్దికుంట గోపి చేరారు. బీఎంఎస్ ఆర్జీ-1 ఉపాధ్యక్షులు కర్రావుల మహేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గంగిశెట్టి నరసింహులు, ( మేడ రామ్మూర్తి, పిట్ కార్యదర్శులు పల్లె శ్రీనివాస్, తాట్ల లక్ష్మయ్య, తుమ్మ గట్టయ్య, పల్లె రవికుమార్, మేడ అజయ్‌కుమార్, పుప్పాల నాగేంద్రప్రసాద్,గుండబోయిన భూమయ్య, నూతి శ్రీమన్నారాయణ, శ్రీరామోజు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 19న చలో పెద్దపల్లి జయప్రదం చేయండి



**సుల్తానాబాద్,జనవరి 11(జనంసాక్షి) :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కూలీ, ప్రజా వ్యతిరేక విధానాలు విడనాడాలని జనవరి 19న పెద్దపల్లి లో జరిగే ప్రదర్శన భహిరంగసభ ను జయప్రదం చేయాలని, కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 2025 విద్యుత్తు సవరణ బిల్లు పేరుతో డిస్కములను ప్రైవేటు వారికి అప్పగించి రైతులకు అందుతున్న ఉచిత విద్యుత్తును, గృహ జ్యోతి పథకశీ లబ్ధిదారులను, సబ్సిడీ పొందుతున్న ప్రజలకు అన్యాయం చేసింది, ఉపాధి హామీ చట్టాన్ని తొలగించి గ్రామీణ పేదల నోటికాడి బుక్కను లాక్కుంది, కార్మికులను యజమానులకు బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్స్ ను అమలు చేస్తూ నోటిఫికేషన్ ఇచ్చింది, విత్తన చట్టం పేరుతో రైతుల ఉసురు పోసుకుంటుంది, ఇన్సూరెన్స్ రంగంలో 100% విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానించి సామాజిక భద్రత దెబ్బ తీసింది, అను విద్యుత్తు కేంద్రాల ఏర్పాటుకు విదేశీ కంపెనీలకు అనుమతి ఇచ్చి దేశ ప్రజల రక్షణను గాలికి వదిలింది. ఈ విధానాలతో దేశ ఆర్థిక సార్వభౌమత్వం, అభివృద్ధి దెబ్బతింటాయి, ఈ దేశ వ్యతిరేక విధానాలను విడనాడాలని డిమాండ్ చేశారు, లేకుంటే ఈ విధానాలకు వ్యతిరేకంగా గ్రామ, వార్డు స్థాయిలో కార్మికులను, రైతులను, వ్యవసాయ కూలీలను, ప్రజానీకాన్ని చైతన్యవంతం చేసి పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని తెలిపారు. జనవరి 19న పెద్దపల్లిలో జరిగే భారీ ప్రదర్శన, బహిరంగ సభలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్ ఆపరేటర్ల సంఘం అధ్యక్షులు తాండ్ర అంజయ్య, ప్రధాన కార్యదర్శి, పౌండ్ల బ్రహ్మాచారి, బందారి స్వామి, బందారి తిరుపతి, పూసాల సంపత్, రాజమౌళి, కిరణ్, శీను, లింగన్న, పోగుల లక్ష్మయ్య సదయ్య, రమేష్, ప్రసాద్, అజీజ్, రవి, వసంత్, సంజీవ్, ఎల్లయ్య, మల్లేష్, అబ్బాస్, ఓదెలు, శేఖర్, బండి శీను,తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ శీతాకాలపు శిబిరం ముగింపు




**పెద్దపల్లి,జనవరి 11(జనంసాక్షి) :** పెద్దపల్లిలోని గాయత్రి డిగ్రీ కళాశాల ద్వారా రంగాపూర్ గ్రామంలో గత వారం రోజులుగా చేపడుతున్న జాతీయ సేవ పథకం ఎన్ ఎస్ ఎస్ శీతాకాల శిబిరంలో భాగంగా చివరి రోజు ఆదివారం.ముగింపు కారిక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ గంట రమేష్ ఉపసర్పంచ్ కొండా శ్రావణ్ తదితరులు హాజరు అయ్యారు.గాయత్రి డిగ్రీ కళాశాల అధినేత అల్లేంకి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యతోపాటు సామాజిక సేవ చేయడానికి ఈ జాతీయ సేవ పథకం ఒక వేదిక లాంటిందని ఇందులో ఉన్న మంచి అలవాట్లు నేర్చుకొని భవిష్యత్తు లో సేవ దృక్పతం తో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులను ప్రోత్సహిస్తూ బహుమతులను అందజేశారు.అందులో భాగంగా సర్పంచ్ గంటా రమేష్ మాట్లాడుతూ ఈ గ్రామాన్ని మీరు జాతీయ సేవా పథకం శీతాకాల శిబిరంగా ఎంచుకున్నందుకు చాలా సంతోషిస్తున్నాము అలానే విద్యార్థులు చాలా అద్భుతంగా సేవ చేశారని విద్యార్థులను అభినందించారు.విద్యార్థులకు వారి యొక్క జీవిత అనుభవం చెప్పి మీరందరూ కూడా గొప్ప స్థాయిలో వెళ్లాలని కోరుకుంటున్నాను అని వెల్లడించారు. తర్వాత విద్యార్థులు జాతీయ సేవ పథకం (ఎన్ఎస్ఎస్ )గురించి చెపుతు అలానే ఈ వారంలో వారి యొక్క అనుభవాల గురించి చెప్పారు.ఆ తర్వాత విద్యార్థులు వారికి సహకరించినటువంటి గ్రామాధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యానికేతన్ ప్రిన్సిపాల్ విజేందర్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎంఏ సమద్ మరియు అధ్యాపకురాలు ఆమని పాల్గొన్నారు.

## జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం లో భాగంగా పరిమితికి మించి వెళ్తున్న వాహనాలు తనిఖీ

### పి రంగారావు పెద్దపల్లి రవాణా శాఖ అధికారి




**పెద్దపల్లి,జనవరి 11(జనంసాక్షి) :** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం లో భాగంగా ఆదివారం పెద్ద పల్లి రవాణా శాఖ అధికారి పి రంగారావు నేతృత్వంలో పెద్దపల్లి ఆర్టిఏ పరిధి లో ధర్మారం ఎక్స్ రోడ్, వసంత నగర్ టోల్గేట్ వద్ద వాహనాలు తనిఖీ నిర్వహించారు. పరిమితికి మించి అధిక లోడుతో వెళుతున్న ఓ వాహనంపై కేసు నమోదు చేశామని తెలిపారు. పలువురు లారీ డ్రైవర్లకు, ఇతర వాహనదారులకు డ్రైవింగ్ పై అవగాహన కల్పించారు. వివిధ పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎం వి ఐ మసూద్ అలీ,( ఎ ఎం వి ఐ లు) నిఖిల్ రెడ్డి, మధు. ప్రదీప్, వంశీకృష్ణ, సిబ్బంది ఉన్నారు...

## ముగ్గుల్లో ప్రతిబింబించిన సమాజ అవగాహన

### బీసీ జేఏసీ చైర్మన్ దాసరి ఉష



**పెద్దపల్లి,జనవరి 11(జనంసాక్షి) :** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని,పెద్దపల్లి జిల్లాలోని మహిళా సోదరీమణుల్లో నూతన ఉత్సాహాన్ని,కళాత్మక స్ఫూర్తిని నింపేందుకు బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం రంగవల్లి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.జిల్లా బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష పర్యవేక్షణలో జరిగిన ఈ పోటీలకు పట్టణంలోని శాంతినగర్‌లోని గీతాంజలి మరియు సింధూర ఐటీఐ కళాశాల మైదానం వేదికైంది.ముఖ్య అతిథిగా హాజరైన దాసరి ఉష, గీతాంజలి స్కూల్ సెక్రటరీ కరస్పాండెంట్ రేపాల రజితతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి,పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. పెద్దపల్లి నలుమూలల నుంచి తరలివచ్చిన మహిళలు, విద్యార్థినులు సాంప్రదాయ ముగ్గులతో పాటు,అన్నదాత కష్టాలు, సైనికుల త్యాగాలు, మహిళా శక్తి వంటి సామాజిక సందేశాలను ప్రతిబింబిస్తూ అద్భుతమైన ముగ్గులను తీర్చిదిద్దారు.ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ మహిళలు సాంప్రదాయాలతో పాటు,సామాజిక అవగాహనను ప్రతిబింబించే అంశాలను ఎంచుకోవడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమం మహిళల్లో ఉత్సాహాన్ని నింపిందని,భవిష్యత్తులోనూ ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు.అనంతరం విజేతలకు దాసరి ఉష,శ్రీమతి రేపాల రజిత బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో జేఏసీ వర్కింగ్ చైర్మన్ నల్లవెల్లి శంకర్,వైస్ చైర్మన్ కొండి సతీష్,మహిళా కన్వీనర్ సిరవేణి స్వప్న,కన్వీనర్లు అబ్దుల్ మాలిక్,ఏ.అరుణతో పాటు స్థానిక యువజన బృందాలు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## షాహిన్ అకాడమీ ద్వారా స్కాలర్‌షిప్ టెస్ట్ 2025



**పెద్దపల్లి,జనవరి 11(జనంసాక్షి) :** షాహీన్ అకాడమీ కరీంనగర్ వారి సౌజన్యంతో పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని ఎన్ఎస్ భవన్ లో ఆదివారం స్మార్ట్ స్కాలర్షిప్ 2025 నిర్వహించినట్టు నిర్వాహకులు తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు ఇతర ప్రాంతాల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు ఈ టెస్టుల్లో అత్యంత ప్రతిభా కనపరిచిన విద్యార్థిని,విద్యార్థులకు తమ పాఠశాలలో స్కాలర్షిప్ ద్వారా 100% ఉచిత విద్యను అందిస్తున్నట్టు తెలిపారు. ఈ పరీక్షల్లో పెద్దపల్లి పట్టణం, కమాన్ పూర్ తదితర ప్రాంతాల నుండి దాదాపు 100 మంది విద్యార్థులు పాల్గొని ఫేజ్ టు పరీక్షల ద్వారా తమ ప్రతిభను కనబరిచారని తెలిపారు. ఈ సందర్భంగా షాహిన్ అకాడమీ కరీంనగర్ పిఆర్ఓ రఫీ మాట్లాడుతూ ఈ సంవత్సరం షాహీన్ అకాడమీ లో ఎంపీసీ 470కు గాను 468 మార్కులు, బైపీసీ లో 440 గాను 437 మార్కులుసాధించి (ఎం బి బి ఎస్ )లో ఏడుగురు విద్యార్థులు సీట్లు సాధించారని,షాహీన్ అకాడమీ లోని అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం, ఫలితాలపై దృష్టి పెట్టిన బోధనా విధానం మరియు క్రమశిక్షణతో కూడిన విద్యా వాతావరణానికి నిదర్శనంగా నిలుస్తున్నాయనీ, ఈ పరీక్ష విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన శ్రేయోభిలాషులు, వాలంటీర్లు మరియు స్థానిక మద్దతుదారులందరికీ షాహీన్ అకాడమీ యాజమాన్యం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు...

## ముదిమణిక్యంలో 7వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**చిగురుమామిడి జనవరి11 (జనంసాక్షి):**కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1995,96వ 7వ తరగతికి చెందిన దాదాపు 50మంది పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై ఆదివారం కలిశారు.చిన్ననాటి స్నేహితులతో కలిసి చదువుకున్న అదే ప్రభుత్వ పాఠశాలలో సోషల్ మీడియా వేదికగా కలుసుకొని ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు.గత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని రోజంతా సంతోషంగా ఆడుతు పాడుతు గడిపారు.చిన్ననాడు చేసిన అల్లరి పనులు,గడచిన రోజులను,ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగాలు,కుటుంబ పరిస్థితులు,జీవనోపాధి గురించి ఒకరినొకరు పలకరించుకున్నారు.కుటుంబ సమస్యలు,ఉద్యోగాలు,బిజీబిజీ జీవితంలోను అందరూ ఒకే చోట కలవడంతో పండగ వాతావరణం నెలకొంది.నాడు చదువు చెప్పిన గురువులను పిలిపించుకొని శాలువాలు కప్పి మెమొంటోలు అందజేసి గురువుల ఆశీర్వాదం తీసుకున్నారు. అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేసి ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు.సంతోషంలోనే కాకుండా ఎవరికి ఎలాంటి ఆపద వచ్చిన తోచిన సహాయం చేద్దాం అని చెప్పారు.సర్పంచ్ గా గెలుపొందిన తమ స్నేహితుడు బోయిని రమేష్ ను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి గ్రామ సర్పంచ్ బోయిని రమేష్,గురువులు విద్యాసాగర్, అనంత చార్య,శ్రీనివాస్, మాధవి,పూర్వ విద్యార్థులు ఖాదర్, చంద్రకళ,సువర్ణ, స్వాతి,పద్మ,చంద్రకళ సువర్ణ,తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ మొరం తరలిస్తున్న టిప్పర్ల పట్టివేత



**ఎడపల్లి, జనవరి 11 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండల పరిధిలో అక్రమ మొరంను తరలిస్తున్న నాలుగు టిప్పర్లను ఎడపల్లి పోలీసులు పట్టుకున్నారు. ఈ మేరకు ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మొరంను తరలిస్తున్న నాలుగు ఇసుక టిప్పర్లను పటు ట్కోవడం జరిగిందని పోలీసులు స్పష్టం చేశారు.

## స్వామి వివేకనందా విగ్రహ ఏర్పాటు

### నూతన కమిటీ అధ్యక్షునిగా శంకర్ చారి

**ఎడపల్లి, జనవరి 11 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండల కేంద్రంలోని నయాబాదీలో స్వామి వివేకానంద నూతన విగ్రహ ఏర్పాటుకు ఆదివారం నూతన కమిటీ వేయగా అధ్యక్షులుగా శంకర్ చారి ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ మేరకు కమిటీ అధ్యక్షులుగా శంకర్ చారి, ఉపాధ్యక్షులుగా ఇంద్రవతి బాలు, ప్రధానకార్యదర్శిగా రత్నాకర్ రెడ్డి, కోశాధికారిగా రఘు మిాసాల, ముఖ్యసలహాదారులుగా గంగాప్రసాద్, దండి శంకర్, సదానంద్, దేవర్ల శ్రీనివాస్, ఐరెండ్ల నవీన్, ఊరడి ప్రదీప్, సభ్యులుగా శంకర్ గౌడ్, కృష్ణ గౌడ్, నిశాంత్, రాములును ఎన్నుకున్నారు.

## హమాలి సంఘ భవనముకు భూమి పూజ చేస్తున్న చాడా

**ముస్తాబాద్ జనవరి 11 (జనం సాక్షి)**మోడీ ప్రభుత్వం మతోన్మాదాన్ని విడనాడాలని లౌకిక విధానాన్ని అలవర్చుకోవాలని దేశంలో ఉన్న నిరుపేదలు, కార్మికులు, కర్షకుల కోసం పనిచేయాలని తప్పితే ఆదాని అంబానీ కోసం పనిచేయవద్దని సిపిఐ జాతీయ నాయకులు చాడ వెంకటరెడ్డి అన్నారు. సిపిఐ నాయకులు ముస్తాబాద్ గ్రామపంచాయతీ నుండి రైతు వేదిక వరకు డప్పు చప్పుల మధ్య ఆటపాటలతో భారీ ర్యాలీ నిర్వహించారు. రైతు వేదిక వద్ద ఏర్పాటుచేసిన సిపిఐ జెండాను జాతీయ నాయకులు చాడ వెంకట్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం తన్నీరు గోపాలరావు స్మారకార్థం నిర్మిస్తున్న హమాలీ సంఘ భవనం నిర్మాణానికి గ్రామ సర్పంచ్ యాదమ్మ శ్రీనివాస్ కీర్తిశేషులు గోపాలరావు కొడుకు రంగారావుతో పార్లమెంటు కో కన్వీనర్ కనిమణి చక్రధర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధాకర్ రావు, సిపిఐ రాష్ట్ర నాయకులు గుంటి వేణు గ్రామ, మండల, జిల్లా నాయకులతో కలిసి భూమి పూజ చేశారు. అనంతరం సిపిఐ పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సిపిఐ శత జయంతి ఉత్సవాలలో పాల్గొని మాట్లాడారు. మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను చేపడుతూ చట్టాలను మార్చేస్తుందన్నారు. అలాంటి తరుణంలో సిపిఐ సిపిఎం వామపక్షాల అన్ని పార్టీలు కలిసి వ్యతిరేకిచ్చిన మోడీ ప్రభుత్వం సిపిఐ పార్టీ సిపిఐ పార్టీ ఎప్పుడు ప్రజల పక్షాన ఉండి పోరాడుతుంది అన్నారు



### యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా

# క్రీడలపై మక్కువ పెంచుకోవాలి

## ఎడపల్లి ఎస్సై ముత్యాల రమ



**ఎడపల్లి, జనవరి 11 ( జనంసాక్షి ) :**
యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా క్రీడలపై మక్కువ పెంచుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎడపల్లి ఎస్సై ముత్యాల రమ స్పష్టం చేశారు. ఆదివారం ఎడపల్లి మండలం కుర్నాపల్లి మాజీ సర్పంచ్ దుబ్బాక సావిత్రి రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంటు ముగింపుకు ఆమె హాజరయ్యారు. ఈ మేరకు గెలుపొందిన జట్లకు ట్రోఫీని అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆధునిక కాలంలో యువత మత్తుకు బానిసై తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అందువల్ల పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఇప్పటికే ఎన్నో అవగాహన సదస్సులను ఏర్పాటు చేయడంతో పాటు యువత డ్రగ్స్ జోలికి వెళ్లకుండా ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. జిల్లా పోలీసు అధికారుల ఆదేశాలతో ఎడపల్లి మండలం లోని అన్ని గ్రామాలలో డ్రగ్స్ పై అవగాహన సదస్సులను ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. అలాగే జనవరి ఒకటి నుండి 31వ తేదీ వరకు నిర్వహించే జాతీయ భద్రత వారోత్సవాల సందర్భంగా ప్రతి ఒక్కరికి ట్రాఫిక్ నియమా లను వివరిస్తూ, హెల్మెట్ పెట్టుకోవాలని చెబుతూ, సురక్షితంగా ప్రయాణం చేయాలని ప్రజలను చైతన్య వంతులను చేయడం జరుగు తుందన్నారు. అయితే యువత క్రీడలపై మక్కువ పెంచుకొని ఉన్నత శిఖరాలను అధిరో హించాలని తద్వారా వారికి బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకోవడంతో పాటు కుటుంబాలను సైతం రోడ్డున పడకుండా చైతన్యవంతులుగా మారాలని ఎస్ఐ రమ పిలుపునిచ్చారు. అనంతరం ఎస్సై ను మాజీ సర్పంచ్ దుబ్బాక సావిత్రి రవీందర్ గౌడ్ ఘనంగా సన్మానించారు. అలాగే టోర్నమెంటు ను నిర్వహించేందుకు సహకరించిన యువకులతో పాటు ముత్తకుంట గ్రామ పాలకవర్గంకు మాజీ సర్పంచ్ దుబ్బాక సావిత్రి రవీందర్ గౌడ్, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సహకార సంఘం డైరెక్టర్ పరుశురాం గౌడ్, అల్తాఫ్, మాజీ ఉప సర్పంచ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, కొప్పుల సంతోష్ రెడ్డి, దినేష్ రెడి, వార్డు మెంబర్లు ఇప్ప సాయిలు, విఠల్ గౌడ్, కాశీగల్ల రాజు, మహేష్ గౌడ్, యువకులు నరేష్ గౌడ్, ముబీన్, అఫ్జల్, టి నర్సారెడ్డి, నీటటవ సాయిలు, కొండా అశోక్, కె సాయిలు, సత్యం, సిరికొండ బాలయ్య, యువకులు పాల్గొన్నారు.



## ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలో మహిళలకు ముగ్గుల పోటీలు

**బోధన్, జనవరి 11 ( జనంసాక్షి ) :**
సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మహిళలకు ముగ్గుల పోటీలు ఆటల పోటీలను నిర్వహించారు. ఆదివారం బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ క్రిసెంట్ స్కూల్లో ప్రగతిశీల మహిళా సంఘం బోధన్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు క్రీడల పోటీలను నిర్వహించారు. కుర్చీ ఆట, బీడీలు చేయుట, ముగ్గులు వేయుట తదితర ఆటలను ఆడిపించి, వాటిలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు వి. గోదావరి మాట్లాడుతూ, ఆటలాడడం, మానసిక శారీరక ఉల్లాసంతో పాటు దృఢత్వాన్ని కలిగిస్తాయని పిల్లలకు పెద్దలకు కూడా మంచిదేనని ఈ ఆటలలో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని అన్నారు.మన దేశంలో ఆర్ఎస్ఎస్,బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాలలో మరింత ఎక్కువగా కొనసాగుతున్నాయని కోర్టులు కూడా మహిళలపై అత్యాచారాలు చేసిన నేరస్తులకే మద్దతిస్తున్నాయని ఇవి సమాజంలో ఏమాత్రం ఆమోదయోగ్యం కానీవని మండిపడ్డారు. వీటికి వ్యతిరేకంగా మహిళ లోకం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు బి. నాగమణి, జిల్లా నాయకురాలు బీపాషా బేగం, జిల్లా నాయకురాలు గీత తదితరులతో పాటు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### సంక్రాంతి పండుగ సందర్భంగా నవాబుపేట గ్రామంలో

# విధి దీపాల ఏర్పాటు

### ప్రత్యేక చొరవ తీసుకుంటున్న సర్పంచ్ గూళ్ళ రజిత రాజు



**చిగురుమామిడి డిసెంబర్11(జనంసాక్షి):**
చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామ సర్పంచ్ గుళ్ళ రజిత రాజు గారు వీధి దీపాల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించి గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి గ్రామంలో అన్ని వార్డులలో దగ్గర ఉండి వీధి దీపాలు ఏర్పాటు చేయించారు.గ్రామంలోని ప్రధాన దారులు ప్రధాన చౌరస్తాల దగ్గర వీధి దీపాలు ఏర్పాటు చేశారు.గ్రామంలో ప్రజలకు అవసరమైన సౌకర్యాల గురించి ఆరా తీయడం వెంటనే ఏర్పాటు చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.వారి వెంట గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

### దేవస్థాన డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేసిన ప్రమాణస్వీకారం

## నారెడ్ల శ్రీనివాసరావుని సన్మానించిన మంత్రి



**రామగిరి, జనంసాక్షి :**
రామగిరి మండలంలోని సుందిళ్ల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం డైరెక్టర్ గా నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన సెంటినరీ కాలనీకి చెందిన ఆర్జి 3 ఐఎన్టీయూసీ బ్రాంచ్ కార్యదర్శి, పురిగిరి క్షత్రియ పెటిక రాష్ట్ర సహాయ కార్యదర్శి నరెడ్ల శ్రీనివాసరావుని ఆదివారం సుందిళ్ల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆవరణంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ దేవస్థాన అభివృద్ధి, నిత్య పూజల పటిష్టతకు కృషి చేస్తానని తెలియజేసి తన నియమకానికి సహకరించిన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ కి, మాజీ జెడ్పిటిసి ఎల్లే రామ్మూర్తికి, ఆర్జి–3 ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## కల్వచర్ల గ్రామం లో నాలుగు సంవత్సరాలు నిద్రావస్తలో ఉన్న సి సి కెమెరాలు పునరుద్ధీకరణ



**రామగిరి, జనంసాక్షి :**
రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో నాలుగు సంవత్సరాలు నిద్రావస్తలో ఉన్న సి సి కెమెరాలను నూతనంగా ఎన్నికైన సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి గారు ఆదివారం రోజున పునరుద్దీకరణ పనులను ప్రారంభించారు.నాలుగు సంవత్సరాలుగా నిద్రావస్థలో ఉన్న సి సి కెమెరాలను అధికారులు పట్టించుకోలేదు.నూతనంగా ఎన్నికైన సర్పంచ్ చొరవ తీసుకొని సి సి కెమెరాల పనులను ప్రారంభించారు గ్రామ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్న సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి గారిని కల్వచర్ల గ్రామ ప్రజలు అభినందించారు.ఈ కార్యక్రమంలో 2వ వార్డు సభ్యురాలు మల్యాల పద్మ, బూస కనకయ్య, బూస అజయ్,బూడిద సంపత్, కోలిపాక చంద్రయ్య,ప్రజలు పాల్గొన్నారు.

# కులవృత్తితోపాటు ప్రజాసేవలో ఉపసర్పంచ్ పూదరి పరుశరాములు గౌడ్..

❑ ప్రజాసేవ చేయాలన్న లక్ష్యంతో ఉపసర్పంచ్ గా ఎన్నిక ❑ శాలువా కప్పి అభినందించిన మాజీఎమ్మెల్యే సతీష్ కుమార్..





**చిగురుమామిడి జనవరి11(జనంసాక్షి):**
రైతు బిడ్డగా,గీత కార్మికుడిగా,క్రమశిక్షణ గల కార్యకర్తగా ముదిమణిక్యం గ్రామంలో మంచి పేరును సంపాదించుకున్న పూదరి పరుశు రాములు గౌడ్ తన కులవృత్తిలో గీత కార్మికునిగా తాడిచెట్టు ఎక్కి కళ్ళు దింపుతూనే,వార్డు మెంబర్ గా గెలిచి ఉపసర్పంచ్ గా ప్రజాసేవలో గ్రామ అభివృద్ధిలో ముందడుగు వేస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖలో ముఖ్య పాత్ర పోషిస్తున్న పరుశురాములకు ప్రజా సేవ చేయాలన్న సంకల్పంతో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో 6వ వార్డు మెంబర్ గా పోటీ చేసి అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. కొన్ని ఏండ్లుగా గ్రామ అభివృద్ధిని ఆకాంక్షించిన పరశురాములు పట్టుదలను చూసి వార్డు సభ్యులు ఉపసర్పంచ్ గా ఎన్నుకున్నారు .తనకు ఓట్లు వేసి గెలిపించిన వార్డు ప్రజలకు, తనను ఉపసర్పంచ్ గా ఎన్నుకున్న గ్రామ సర్పంచ్ బోయిని రమేష్ కు,వార్డు సభ్యులకు పరశురాములు గౌడ్ ధన్యవాదాలు తెలిపారు. గ్రామ సర్పంచ్ రమేష్ తో పాటు పాలకవర్గ సభ్యులతో కలిసి గ్రామ అభివృద్ధికి నిరంతర కృషి చేస్తామని, గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటామని చెప్పారు.గ్రామ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఇటీవల జరిగిన గ్రామసభలో పలు తీర్మానాలు చేశామని, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అందరం ఐక్యతతో పని చేస్తామని పరశురాములు చెప్పారు.కులవృత్తిలో ఉదయం గీత కార్మికుడిగా,రోజంతా గ్రామ ఉపసర్పంచ్ గా ప్రజలకు సేవలు అందిస్తానని పూదరి పరుశురాములు గౌడ్ ప్రజలకు హామీ ఇచ్చారు.ప్రజాసేవ చేయాలన్న అంకుటిత లక్ష్యంతో ఉపసర్పంచ్ గా ఎన్నికైన పూదరి పరుశురాం గౌడ్ ను హుస్నాబాద్ మాజీఎమ్మెల్యే వోడితేల సతీష్ కుమార్ సైతం శాలువా కప్పి అభినందించారు.

## ఎల్లవేళలా అండగా ఉంటా

### కార్యకర్తలకు సూచించిన వ్యాళ్ళ హరీష్‌రెడ్డి



**రామగుండం, జనంసాక్షి :**
గ్రామంలోని ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త సమష్టిగా పని చేసి. పార్టీ బలోపేతానికి కృషి చేయాలనీ. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ళ హరీష్ రెడ్డి కార్యకర్తలకు సూచించారు.అంతర్గాం మండలంలోని పెద్దంపేట గ్రామంలో ఆదివారం సందర్శించి మాట్లాడారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో బీఆర్ఎస్ మద్దతు ఇచ్చిన అముల శ్రీనివాస్ ను గెలిపించిన ప్రజలకు.గెలుపుకు కృషి చేసిన కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని. ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని. తన సహకారం ఎల్లవేళలా ఉంటుందని సూచించారు. ఈ సందర్బంగా గ్రామ నాయకులు ఆయనకు పుష్పగుచ్చం ఇచ్చి. పట్టు శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ అముల పెద్ద శ్రీనివాస్. ఉప సర్పంచ్ కరివేద స్రవంతి శ్రీనివాస్ రెడ్డి.తాజా మాజీ ఎంపీటీసీ కొలిపాక శరణ్య మధుకర్ రెడ్డి.పుట్ట శ్రీనివాస్. కోల మధుకర్.సందనవేణి సాయి. నేరెళ్ల సత్యం. బిరెల్లి సరన్ తదితరులు ఉన్నారు.



## కాంగ్రెస్ పార్టీ నాయకుడు కోటోజు అశోక్ ఆధ్వర్యంలో కిసాన్ నగర్ 28వ డివిజన్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం

**కరీంనగర్, జనవరి 11 (జనంసాక్షి) :** ఆదివారం కిసాన్ నగర్ 28వ డివిజన్ లో జెండా ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ కార్పొరేషన్ అర్బన్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ హాజరైజెండా కార్యక్రమం ఆవిష్కరణ చేశారు. జెండా కార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు రోళ్ళ సతీష్ , దికొండ శేఖర్ బాబు, మంద మహేష్, పొన్నాల రాజేష్, దేవరాజ్, విజయ్, ప్రశాంత్, నరేష్, శ్రీకాంత్, కిరణ్, చందు, అరుణ్, హరీష్, దిలీప్, లడ్డు, కాంగ్రెస్ పార్టీ వివిధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యూత్ నాయకులు, డివిజన్ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జెండా కార్యక్రమం విజయవంతం చేశారు.

## చర్లపల్లి గ్రామ సర్పంచి, అడ్వకేట్ ఎట్టెపు కనకయ్యను ఘనంగా సన్మానించిన కరీంనగర్ బార్ అసోసియేషన్



**కరీంనగర్, జనవరి 11 (జనంసాక్షి) :** కరీంనగర్ జిల్లా గంగాధర మండలం చర్లపల్లి(ఆర్) గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన అడ్వకేట్ ఎట్టెపు కనకయ్య ను కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లింగంపల్లి నాగరాజు, ప్రధాన కార్యదర్శి కందుల అరుణ్ కుమార్ సీనియర్, జూనియర్ న్యాయవాదుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. న్యాయవాద వృత్తిలో రాణించి, న్యాయవాదుల కుటుంబం నుంచి కనకయ్య గ్రామ సర్పంచ్ గా ఎన్నిక కావడం చాలా సంతోషకరం గా ఉందని, భవిష్యత్తులో మరింత ఉన్నత మైన పదవులు చేపట్టాలని బార్ అసోసియేషన్ బాధ్యులు ఆకాంక్షించారు. గ్రామస్తులు కనకయ్యకు ఇచ్చిన సర్పంచ్ అవకాశాన్ని నిలబెట్టుకోని, ప్రజా సేవలో న్యాయవాదుల అవసరం ఉంటే తమ సహాయ సహకారాలు ఎల్లవేళల ఉంటాయని పలువురు న్యాయవాదులు కనకయ్యకు చెప్పారు. ఈ సందర్భంగా సర్పంచ్, అడ్వకేట్ కనకయ్య మాట్లాడుతూ... బార్ అసోసియేషన్ బాధ్యులు నాగరాజు , అరుణ్ కుమార్ , న్యాయవాదుల అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంఖుస్థాపన చేసిన సుడా చైర్మన్

### ఇరుకు రోడ్లలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేసి రోడ్లను వెడల్పు చేస్తున్నాం:సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**కరీంనగర్, జనవరి 11 (జనంసాక్షి) :** 26వ డివిజన్ ఆదర్శనగర్ లో 20 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... ఇరుకు రోడ్లు ఉన్న చోట్ల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపడుతున్నామని దీని వల్ల రోడ్లు ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటాయని అన్నారు. చాలా ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ దెబ్బతిని ఉందని ఒక్కొక్కటి గా అన్ని రోడ్లు డ్రైనేజీలను మెరుగు పరచుకుంటూ ముందుకు వెళ్తున్నామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షుడు అంజన్ కుమార్, మాజీ కార్పొరేటర్ ఆర్ష మల్లేశం, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, దండి రవీందర్, గీసా శ్రీనివాస్, మన్నె పద్మారావు, కొండటి లక్ష్మీనారాయణ, మన్నె పద్మావతి, గీసా కాంతమ్మ, దినేష్, సిగిరి రవి, కుంభం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన తండాల అభివృద్ధికి బాటలు వేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### బీటీ రోడ్డు నిర్మాణానికి 7.80 కోట్ల రూపాయలను మంజూరు చేసిన సందర్భంగా భూషణరావుపేట కాంగ్రెస్ గ్రామ శాఖ మామిడి పెళ్లి శేఖర్ ఆధ్వర్యంలో ప్రజా పాలాభిషేకం

**కథలాపూర్, జనవరి 11(జనంసాక్షి)** కథలాపూర్ మండల పరిధిలోని గిరిజన గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేసింది. పలు అన్‌కనెక్టెడ్ ఎస్టీ తండాలకు బీటీ రోడ్ల నిర్మాణం కోసం రూ.7 కోట్ల 80 లక్షల ట్రైబల్ వెల్ఫేర్ నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా భూషణరావుపేట మెయిన్ రోడ్డు కచూరాల బాట నుంచి చింతకుంట రాజారాం తండా వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.3 కోట్ల 60 లక్షలు నిధులు మంజూరు చేశారు. ఇందుకుగాను భూషణరావు పేట కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ప్రజా నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గార్ల చిత్రపటానికి పాలభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాయితి నాగరాజ్, జగిత్యాల జిల్లా మున్నూరు కాపు అధ్యక్షుడు చెదలు సత్యనారాయణ,రాజారాం తండా సర్పంచ్ భూక్య తిరుపతి నాయక్,ఏఎంసి డైరెక్టర్ వాకిటి రాజారెడ్డి, సీనియర్ యువ నాయకుడు గద్దం చిన్న రెడ్డి మాట్లాడుతూ,ఈ నిధులతో గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతులు మెరుగుపడి ప్రజలకు రవాణా సౌకర్యం మరింత సులభమవుతుందని ఎన్నో ప్రభుత్వాలు మారాయి అయినా గిరిజన తండాల అభివృద్ధి గురించిన ఆలోచన ఏ ఒక్కరూ కూడా గతంలో చేయలేరని కానీ ప్రజా ప్రభుత్వంలో ఎన్నో తండాలను గ్రామపంచాయతీ లుగా చేస్తూ వాటిని పల్లెలు పట్టణాలతో అనుసంధానం చేసేందుకు పెద్ద మొత్తంలో నిధులు వెచ్చించడం వలన గిరిజన తండాల అభివృద్ధికి బాటలు వేయడమే అని అలాగే ఆ మార్గంలో ఉన్న రైతులకు వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని ఈ సందర్భంగా తెలియజేశారు మరియు కథలాపూర్ మండలానికి ఇంత పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేసినందుకు గాను మండల స్థానిక కాంగ్రెస్ నాయకులతో పాటు స్థానిక గ్రామల ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో వారితోపాటు కథలాపూర్ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు న్యావనంది శేఖర్, భూషణరావుపేట మాజీ సర్పంచ్ గద్దం స్వామి రెడ్డి, చింతకుంట మాజీ సర్పంచ్ బైరమల్లేష్ యాదవ్, ఏఎంసీ డైరెక్టర్ రమేష్ నాయక్, మామిడిపల్లి శేఖర్ రెడ్డి, మామిడిపల్లి లింగారెడ్డి, బైరదేవ్ యాదవ్, లింగారావు, తిరుపతి రెడ్డి, కథలాపూర్ ఉప సర్పంచ్ చెట్పల్లి రమేష్, రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి కల్లెడ గంగాధర్,ఏలేటి మారుతి రెడ్డి, గోపిడి మధు, చిన్న రెడ్డి, బైరా రవి, మహేష్, ఇస్తారు, లతోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు స్థానిక తండ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# లయన్స్ డిస్ట్రిక్ట్ 320జీ మీల్స్ ఆన్ వీల్స్ ఈవెంట్ ద్వారా ఉచిత అల్పాహార వితరణ

### జీఎల్టీ కో ఆర్డినేటర్ ఇనుగుర్తి రమేష్

**కరీంనగర్, జనవరి 11 (జనంసాక్షి) :** లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320జీ ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ ద్వారా లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ శాతవాహన సౌజన్యంతో నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎల్టీ కో ఆర్డినేటర్ ఇనుగుర్తి రమేష్ మాట్లాడుతూ... ఇంటర్నేషనల్ కాల్ పిలుపుమేరకు హంగర్ సర్వీస్ వీక్ లో భాగంగా 9వ రోజున ఉచిత అల్పాహార వితరణ, ఇనుగుర్తి సాయి తేజ్ పుట్టినరోజు సందర్భంగా కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో 200 మంది పైగా అవసరార్థులకు అన్నప్రసాద వితరణ చేశామని తెలిపారు. జనవరి 3వ తేదీ నుండి 11వ తేదీ వరకు సర్వీస్ వీక్ ను పాటిస్తూ.. సేవా కార్యక్రమాలు చేపట్టామని, క్లబ్ కోఆర్డినేటర్ ఇనుగుర్తి తెలిపారు. అలాగే గత 9 నెలలుగా మీల్స్ ఆన్ వీల్స్ ద్వారాఉచిత అల్పాహార వితరణ, అన్నప్రసాద వితరణ చేపడు తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్ జిల్లా గవర్నర్ సింహరాజు, కోదండ రాములు, లయన్ హన్మండ్ల రాజిరెడ్డి, పిఎం సిసి లయన్ చిదురు సురేష్, ఇనుగుర్తి రమేష్ జీఎల్టీ కోఆర్డినేటర్,లయన్ కెప్టెన్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి డిస్టిక్ కో ఆర్డినేటర్, లయన్ తిరుపతిరెడ్డి అధ్యక్షులు,లయన్ కెప్టెన్ మధుసూదన్ రెడ్డి, లయన్ మహేందర్, లైన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ శాతవాహనలయన్ జిల్లా కృష్ణ కార్యదర్శి, మానేరు లయన్ బద్దం మల్లారెడ్డి, జడ్పి బాలాజీ నగర్ వివిధ క్లబ్బుల నుండి వివిధ హోదా గల సభ్యులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారుడును కలిసిన బెల్లాల్ సర్పంచ్ రాజు



**బోధన్, జనవరి 11(జనంసాక్షి)** బోధన్ మండలం బెల్లాల్ గ్రామ సర్పంచ్ రమావత్ రాజు ఆదివారం బోధన్ ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారుడు సుదర్శన్ రెడ్డిని మర్యాదపూర్వ కలిసి ఘనంగా సన్మానించారు. ఈ మేరకు సుదర్శన్ రెడ్డిని కలిసిన సర్పంచ్ గ్రామంలోని సమస్యలను వివరించి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు.